# గురుపూజ

* శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు *



పెన్షన్ మంజూరయినట్లు రామం మాష్టారికి వర్తమానం అందింది. రెండు సంవత్సరాలై ఎదురుచూస్తున్న తనకు లాటరీలో లక్ష రూపాయలు వచ్చినంత సంతోషం కలిగింది. పెళ్ళికి ఎదిగి వచ్చిన కూతురు, ఉద్యోగం కోసం ఇంటర్వ్యూలకు తిరిగి వస్తున్న ఆఖరి కొడుకు గుదిబండ అయారు.

చలం మాష్టారు వర్తమానం చేతబుచ్చుకొని ఎస్. బి. ఓ. ఆఫీసుకి బయలుదేరారు. పావుతక్కువ పది గంటలకు ఆఫీసు చేరారు. ఎవరూ యింకా రాలేదు. అటెండర్ కుర్చీలకు, ఫైళ్ళకు వున్న దుమ్ము దులుపుతున్నాడు. మాష్టార్ని చూస్తూనే, 'ఎవరు?' అని గట్టిగా పలుకరించాడు గుంపయ్య.

'నేను...మాష్టార్ని! పెన్షన్ కోసం వచ్చాను.' హీన స్వరంతో చెప్పారు మాష్టారు.

'ఈరోజు ఐదవ తారీఖు కదా! ఇంత లేటు ఎందుకు చేసారు సార్! గురుపూజోత్సవం అనే ఈరోజు వచ్చారు.' అంటూ గుంపయ్య చెప్పుకు పోతున్నాడు.

'నాకు పెన్షన్ సాంక్షన్ అయింది.' మెల్లగా చెప్పారు మాష్టారు.

'గంట పోయిన తరువాత కనిపించండి! ఇంకా ఎవరూ రాలేదు.' చిరాగ్గా అన్నాడు గుంపయ్య. రామం మాష్టారుకి తిరిగి రావడానికి ఓపిక లేదు. ఎదురుగా ఉన్న చెట్టు క్రిందకు చేరారు. కాలం నెమ్మదిగా గడుస్తుంది.

నీటుగా డ్రస్సస్ అయి ఒక యువకుడు వచ్చాడు. మాష్టార్ని పరిశీలనగా చూస్తూ, 'మీరు...మీరు రామం మాష్టారు కదూ?!' అడిగాడు.

మాస్టారు కళ్ళజోడు సవరిస్తూ తీక్షణంగా చూస్తూ లక్ష్మణరావుగారి అబ్బాయివి రాజేష్ కదూ?' అన్నారు.

'భలేగా గుర్తుపట్టారు మాస్టారూ!' ప్రశ్నార్థకంగా చూసాడు రాజేష్.

---

(71వ పేజీ తరువాయి)

శరణు వేడుకొన్నాడు. సూర్యుడు అతనికి అభయం యిచ్చాడు. నరనారాయణు లిద్దరు ఈ సంగతి తెలుసుకొని సూర్యుని దగ్గరకు వచ్చారు. వారిని చూచి సూర్యుడు 'ఓ దేవా! ఈ కవచుడు వచ్చే జన్మలో నా వరం వల్ల దూర్వాస మహాముని మంత్ర ప్రభావముచే కన్యగా ఉన్న కుంతీదేవికి కర్ణుడుగా వుడతాడు. భారత యుద్ధంలో మీరు అతన్ని చంపవచ్చు. ఈ జన్మలో ఇతన్ని వదిలి వేయండి'— అన్నాడు.

సూర్యుని మాట కాదనలేక నరనారాయణు లిద్దరు కవచుణ్ణి విడిచి పెట్టారు.

కవచుడు కవచ కుండలాలతో కర్ణుడుగా కుంతీదేవికి పుట్టాడు. కౌరవ పక్షం వహించి, దానకర్ణుడుగా పేరొంది, భారత యుద్ధంలో నర నారాయణుల చేతిలో చని పోయాడు.

—శ్రీ కవుల ఆంజనేయశర్మ
(బాలానందం మాష్టారు)

'నిన్ను గాక ఎవర్ని గుర్తు పట్టగలను?'

'ఆనాడు మీరు చెవి మెలిపెట్టి నన్ను ఇంతవాణ్ని...'

'అది అంతా మీ అభిమానం బాబూ!'

'ఇలా ఎందుకు వచ్చారు మాస్టారూ?'

'ఎస్. బి.ఓ! ఆఫీసుకి పెన్షన్‌కోసం వచ్చాను. ఇపుడు నీవు ఏం చేస్తున్నావు?' రామం మాస్టారు.

'ఎస్, బి.ఓ! ఆఫీసులోనే పని చేస్తున్నాను సార్! ఐదేళ్ళ సర్వీసుకూడా అయింది. రండి. ఇక్కడ ఏమిటి?' అంటూ ఆఫీసు వరండాలో రాజేష్ కుర్చీ వేయించాడు.

'కాఫీ తాగుతారా, మాస్టారూ?' అడిగాడు.

'వద్దు బాబూ!' బదులిచ్చారు మాస్టారు.

ఫైల్స్ ముందు పెట్టుకొని రాజేష్ కూర్చున్నాడు. గంటలు తడబడ్డాయి. మాస్టారికి సహనం నశించింది. లేచి రాజేష్ దగ్గరకు వెళ్ళారు.

'సారీ, మాస్టారూ! ఈ రోజు అయ్యగారు రాలేదు. రేపు రండి చూద్దాం.' చెప్పాడు రాజేష్.

రామం మాస్టారి ముఖం ముడుచుకు పోయింది: బయ




టకు కదిలారు. నిల్చున్నారు.

'ఏమిటోయ్, గురువుగారు అంటున్నావ్?'

'గురువు లేదు: బోండా లేదు. అయినా ఊరకే చదువు నేర్పాడా? ఏమిటి?' అంటూ రాజేష్ గొంతు వినిపించింది.

మాస్టారు షాక్ తిన్నారు. మెల్లగా కదిలారు. ఇంతలో ఆఫీసు అటెండెంట్ గుంపయ్య ఎదురయ్యాడు.

'ఈ రోజు అయ్యగారు రాలేదా?' రామం మాస్టారు అడిగారు.

'చూడండి, సార్! ఇక్కడ ఎవరిమాటలూ నమ్మకండి. మీరు జరిపించవలసిన కొన్ని లాంఛనాలు వున్నాయి. అవి జరిపిస్తే పని చిటికెలో ఐపోతుంది.' అన్నాడు గుంపయ్య.

With best compliments from :

Phone : 2581

# Bharath Textiles

—: Manufacturers of :—

ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS

P. B. No. 19, Behind Royal Theatre.

BHAVANI — 638 301.

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాణాలు మరియు బెడ్‌షీట్లు చాలా ప్రసిద్ధమైనది.

వాడిన ప్రతివారూ పదేపదే ఆర్డరిస్తున్నారు.

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు.

ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

'సరే. రేపు రమ్మన్నాడు కదా!' అంటూ మాస్టారు కదిలారు.

రామం మాస్టారు రిక్షా ఎక్కారు. సరాసరి బస్ స్టాండులో దిగారు. రిక్షావాలాకు రెండు రూపాయలు అందించారు.

'వద్దండి మాస్టారూ!' అన్నాడు రిక్షావాలా.

'ఈ మాత్రానికి రెండు చాలదటయ్యా?' చిరాగ్గా అడిగారు మాస్టారు.

రిక్షావాలా 'నన్ను గుర్తు పట్టలేదా మాస్టారూ?' అని అడిగాడు.

మాస్టారు తీవ్రంగా చూసారు.

'నేను సూరయ్య కొడుకు రంగడ్ని.'

'రంగా...నీవురా!'

'ఆరోజు మీరు చెప్పినట్లు చదివివుంటే బాగుండేది!' బాధగా రంగయ్య అన్నాడు.

రంగడి గురుభక్తికి మనసులో మెచ్చుకుంటూ .సరేలే ఇప్పుడు నీకేం లోటు? మంచిమనసు నీది!' అంటూ రెండు చేతిలో పెట్టారు.

ఆ రెండు నోటువి మాస్టారి చేతిలో పెట్టి, 'ఈ బీద వాడి మాట కాదనకండి మాస్టారూ!' దీనంగా బ్రతిమాలుతూ కదిలాడు.

రంగడి గురుభక్తికి రామం మాస్టారు కొయ్యబారి పోయారు.

★




మీకు కావలసిన స్లైడ్ మరియు బ్లాకులకు :—

మానో ఆర్ట్స్ 34/11. కాట్పాడి రోడ్డు, వేలూరు-632 004

Edited and Published by A.N.Raghavachar, No. 10, Murugesa Mudali St., Madras-600 079
Printed by G. Kulasekaran at Giridhar Art Printers 47, Badrian St., Madras-600 001